
దేవిదేవతలు

వచన

విశ్వమాత సీత



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి. కనుక తమవంతుగా భక్తి,జ్ఞాన ప్రచారార్థం TTD(తిరుమల తిరుపతి దేవస్థానం) వారు ఉచితంగా విలువైన గ్రంధాలను ఆన్ లైన్ లో eBOOK(PDF) అందిస్తున్నారు. వారు చేస్తున్న జ్ఞాన యజ్ఞానికి సాయి రామ్ కూడా తమవంతుగా సహాయం చేసే కార్యక్రమంలో భాగంగా వారి గ్రంధాలను సాయి రామ్ ద్వారా కూడా అందచేస్తున్నాము, ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం చేసిన ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(www.google.co.in), మైక్రోసాఫ్ట్ సైట్ (www.microsoft.com) వారికి కూడా మేము ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇంట్లో ఆధ్యాత్మిక గ్రంధాలయం ఉండాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) TTD(తిరుమల తిరుపతి దేవస్థానం) వెబ్ సైట్: http://ebooks.tirumala.org
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సాయి రామ్ సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.


గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్థం **ఉచితంగా eBook** రూపంలో TTD(తిరుమల తిరుపతి దేవస్థానం) సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు.

SaiRealAttitudeManagement(SAI RAM) **- సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)**

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

TTD(తిరుమల తిరుపతి దేవస్థానం)

http://ebooks.tirumala.org



అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఓజసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

విశ్వమాత సీత

: రచన :

తన్నీరు శ్రీనివాసులు

తిరుమల తిరుపతి దేవస్థానము వారి ఆర్థికసహాయముతో

ఈ పుస్తకము ముద్రించబడినది.

* ఉపోద్ఘాతము *

మహర్షులు, మహనీయులైన గొప్పవారలు, ఆత్యులయిన కవులు, రామాయణగ్రంథాన్ని అటుసంస్కృతం నుండి తెలుగులోనికి అనువదించిన, కేవలంగ్రాంథికబాషే అధికంగా ఉండటం జగద్విదితమే కనుక అచ్చతెనుగులోకూడ పఠించటం నేటిబాలబాలికలకు అసాధ్యమగుచున్నది అందువలన తెలుగు బాషలోనే గ్రామీణ స్థాయి ఉచ్చరణ దృక్పదాన్ని అవగాహన గావించుకొనేందుకు వీలుగా రామాయణ గ్రంథంలోని ప్రధాన పాత్రదారిణి జానకి చరిత్రనుమాత్రమే ఎంచుకొని చిన్నారిబాలబాలికలకు అర్థంకావడానికే లిఖించిన ఈ కథే విశ్వమాత సీత.



అభినందనలతో మీరచయిత

తన్నీరు శ్రీనివాసులు

వార్త పత్రికారిపోర్టర్
రీడ్స్ సొసైటి అధ్యక్షులు

గుత్తి - 515401



ఈ కృతి పేనుబూరి ఉమాశంకరప్పలకు అంకితం

కైలాసపతిని కైంకర్యంచేత పలుమార్లు ప్రసన్నంగావించుకున్న లంకాధీశ్వరుడైన రావణాశురుడు, ఆయన సతీమణి అయిన మండోదరికి ఈశ్వరేచ్ఛ వలన పుత్రి ప్రాప్తిరస్తు జరిగినది. పున్నమి వెన్నలకంటే మిన్నగా అలరారే చిరునవ్వుల మంద హాసముతో విరజిల్లే ఆ బాల ఎంతో మృదు ముగ్ధ సింధూరమై వుండగా!

తమ గురువైన శుక్రాచార్యులను వేగురలచే పిలిపించుకొని రావణబ్రహ్మ శుక్రాచార్యునితో గురువర్యా! నింతటితో లంకాపురం ఎంతో అదృష్టం చేసుకున్నట్లున్నది. మాకు జన్మించిన పుత్రిక అదృష్టం పరిశీలించి భవిష్యత్, విధి చిత్రం ఉపదేశిస్తూ చక్కని నామధ్యేయాన్ని సూచింపుడని కోరెను.

ముక్కుపచ్చలారని పసిపాప ముఖచ్ఛాయను గురువైన శుక్రాచార్యులుగాంచి రాజేంద్రా! పుత్రికా జననంతో ఆనంద పర వశుడైన నీవు నేపలికే వాక్కులు విని పుత్రికగా లాలించెదవా? అని ప్రశ్నించెను. ఆశ్చర్యముతో చెంతనే నిలచిన మండోదరి, రావణాశురుడు గద్గద స్వరంతో గురువర్యా! తమరేమి ఉచ్చరించుచుంటిరో మాకు నమ్మశక్యం ఆత్మస్థయిర్యం కోల్పోయినట్లు ఉన్నది. దయచేసి పూర్తి వివరములు విశదీకరింపుమని వేడుకొనిరి.

రాజదంపతులారా! మన రాక్షస వంశాన్ని సర్వనాశనం

చేయునట్టి ఆ మహా విష్ణువు సతి అయిన లక్ష్మీదేవి మీ గర్భమున పుత్రికగా జననం బొందినది. ఈ కారణంగా ఈ బాలిక జాతకము నందు ఈ బాలిక ఏనాడు ఈ లంకలో వుండునో, ఆఖరుకు నీ ప్రాణానికి హాని కలుగునని శుక్రాచార్యులు పలికెను.

పుత్రిక ఎవరయిన సహించెదగాని, నా శత్రువైన విష్ణువు భార్య, నా పుత్రికగా జన్మించి నా మృత్యువును కబలించేందుకు ప్రయత్నించడం తగదు. తక్షణం ఈ బాలికను హతమార్చండని భటులకు రావణాసురుడు ఆజ్ఞాపించు సమయంలో, నవమాసములు ఉదరములో భారంగా పెంచి తన ప్రాణంలో ప్రాణమై, ఒకే పేగు త్రెంచుకొని పుట్టినబిడ్డ ప్రాణాలు తీయండని వినడంతో మండోదరి తల్లడిల్లిపోతూ!

తన పతి దేవుడయిన భర్తతో స్వామీ అచ్చం నా పోలిక, రూపురేఖలు గల నా చిన్నారిని మాత్రం చంపకండి. నా ప్రార్థనను మన్నించి కనీసం ఏ కారడవుల్లోనైన వదలివేయండని పాదాలమీద పడి కన్నీటి శోకంతో ప్రతిమలాడుకొంది.

సతి మనోగతా పుత్రిక ప్రేమగా అర్థం చేసుకొన్న రావణుడు బాలికను ఓ పెట్టెలో పెట్టి బంగారు వస్త్రాలు కప్పి సముద్రంలో త్రోసెయ్యండని భటులకు ఆజ్ఞాపించాడు.

ఆ మాటను విన్న మండోదరి తల్లడిల్లిపోతూ మూర్ఛిల్లెను ఇలా బాలికను భటులు పసిడి పెట్టెలోవుంచి హేమంతకమైన పట్టు వస్త్రాలుకప్పి సముద్ర నీటిపై వదలివేసారు. బాలిక లంకానగరం

దాటిందని రావణుడు, శుక్రాచార్యులు ఆనంద పరవశంతో ఊపిరి పీల్చుకున్నారు.

ఈ దృశ్యాన్ని కన్నులారా గాంచిన దేవతలు కొందరు బ్రహ్మకు వివరించారు. విధివశాత్తు ప్రస్తుతం ఎక్కడినుండి ఆ బాలిక కనుమరుగు అయిందో వివాహానంతరం తిరిగి లంకను ఏనాడు చేరునో ఆనాటి నుండి రావణుని ప్రాణాలకు ముప్పువాటిల్లి పదహారు మాసాలు అనంతరం ఆ మహా విష్ణువు అవతారమైన శ్రీరాముని హస్తంలో ప్రాణాలు విడుస్తాడని బ్రహ్మదేవుడుపలికెను

ఆ సందర్భంలో అక్కడేవున్న నారద మహర్షి సర్వస్వాన్ని ఆకలింపు చేసుకొని రామాయణ కావ్య ప్రారంభానికి అంకురార్పణం చేయదలచి మిధిలానగర ప్రభువైన జనక మహారాజు కొలువులో ప్రత్యక్షమయ్యాడు.

రాకరాకవచ్చిన నారద మునీంద్రుని సాదరముగా ఆహ్వానించి పసిడి సింహాసనంబున ఆశీనుగాంచి, రాజైన జనకుడు, మహర్షి ఊరికరారు మహానుభావులు సెలవు ఇవ్వండని కోరగా! నారదుడు తన మనస్సులోని అంకురార్పణను ఉచ్చరిస్తూ! జనక మహారాజా నీవద్ద సర్వేశ్వరుడిచ్చిన ధనుస్సు ఉన్నది. అయితే పంచవర్ష ప్రాయంబునందే బలాఢ్యులు పదహారుమంది గజమును మధించ గల్గిన వీరులు ఎత్తలేని ఆ గాండీవమును ఎడమ చేతితొ ప్రక్కకు ఎత్తి నెట్టివేయగల అసాధారణ బాలిక సాక్ష్యాత్తు లక్ష్మిదేవి నీ రాజ్య మందు ఉండగా ఇంకా పుత్రి సంతానంలేదనే చింతతొ ఏల దిగులు చెందెదవు. నీ ఇంట లక్ష్మిదేవి త్వరలో ప్రసన్నం కానున్నది,

అన పలికెను. స్వామి నా రాజ్యంలో మహావిష్ణువు సతి అయిన లక్ష్మీదేవి వున్నదా! ఎక్కడ వివరాలు చెప్పండి స్వామి? అంటూ ఆనంద బాష్పాలు రాల్చాడు జనకుడు.

విధివశాత్తు ఎక్కడో లంకీర భయంకరుడైన రారాజున వంశమునందు జనించి ప్రస్తుతం మీ పుత్రికలా వున్న ఆబాలిక నీకే దక్కుతుందని నారదుడు ఆనంద బాష్పాలు రాల్చుతున్న జనకున్ని ఓదార్చాడు.

జనకమహర్షి విశ్వమాత అయిన లక్ష్మీదేవి ఇక నీ పుత్రిక జానకీగా, సీతగా వర్ధిల్లుతుంది దేవతా ఘడియలైన వచ్చే పౌర్ణమి నాడు ఉదయం రాజదంపతులు సర్వేశ్వరున్ని ధ్యానించి, పసిడి నాగళ్ళతో మీ రాజ్య పొలిమేరల్లో దుక్కిదున్నండని ప్రబోదించెను

అప్పటికే రాజ్యంలో ఎవరి నోటవిన్నా లక్ష్మీదేవి మన రాజ్యంలో ఉందట మనకు కరువు కాటకాలు వుండవని పౌరులు ఆనందంగా చెప్పుకోవడం కనిపించింది.

నారదమహర్షి, వశిష్టమహార్షి పలువురు శిష్యబృందముతో కూడి జనక మహారాజు బంగారు నాగలిని తన భుజస్కందాలపై మోసుకొని పొలిమేరల్లోనికి వచ్చాడు. ఆకాశం ప్రశాంతంగా ఉంది జనకుడు నాగల్ని జోడు వృషభములకు కట్టి ఏడడుగులు నడిచాడో లేదో? కంగుమని కంచుమోగినట్లు ధ్వని తరంగాలు వ్యాపించాయి

ఆనందంతో నాగలికి అడ్డంగావున్న మట్టి గడ్డలను తొలగించ దముతో బంగారు పెట్టె బయల్పడెను. నారదుని ఆశీర్వాదము

ఫలించి అవధులు లేని ఆనందంతో జనకుడు పెట్టె తెరచాడు. ఆకాశం నీలామృతమై సప్తఋషులు, దేవతలు పుష్పమాలికలను లక్ష్మీదేవి అయిన ఆ బాలికపై కురిపించారు. జనకుడు గగనంవైపు గాంచి దేవతలకు మ్రొక్కి చిన్నారి బాలికను తీసుకొని రాజ్య అంతఃపురానికి చేరెను.

శుభ ఘడియలో ఆ బాలికకు సీత అని వేదమంత్రాల మధ్య నామకరణం చేయించి బ్రాహ్మణులకు గోవులు, స్వర్ణము విరివిగా దానమొసంగెను జనకుడు.

ఆ దినం మిథిలానగరంలో ప్రతి పౌరుని ఇంట షడ్రచులే, భుజించి పౌరులెల్లరు ఆనంద డోలికల్లో తేలియాడారు. సీతగా నామకరణం అనంతరం ఋషిపుంగవులు, నారదుడు బాలికను ఆశీర్వదించారు.

నచట అయోధ్యనందు మహావిష్ణు శ్రీరామునిగా ఆయన శేషపాన్పు లక్ష్మణునిగా, శంఖు చక్రాలు, భరత శతృఘ్నులుగా జన్మించుటకు పూర్వం–

అయోధ్యపురి నేలు దశరథ మహారాజు సంతానహీనుడై, జీవితకాలాన్ని వ్యర్థపరుస్తుండగా ఋషపుంగవులు ఆశీర్వచనాలతో దశరథుడు పుత్ర సంతానానికై యజ్ఞం యాచరింప తలపెట్టి యజ్ఞం చేయుటకు సమస్త రుషులను ఆహ్వానించి యజ్ఞం ప్రారంభించెను. యజ్ఞతపస్సు ఫలించగా అందుకు యజ్ఞ ఫలాన్ని అగ్ని దేవుడు స్వయంగా ప్రత్యక్షమయి దశరథునికి పాయసాన్నపు కలశాన్ని బహూకరిస్తూ మీ సతులకు ఈ ఫలాన్ని నొసంగిన యెడల వారు

పుత్రులకు జన్మనిచ్చెదరని పల్కి కలశాన్ని దశరథ మహారాజు హస్తాలలో వుంచి అగ్నిదేవుడు అదృశ్యమయ్యెను.

ఆనందహృదయు డరితుడైన దశరథుడు ప్రథమ సతియైన కౌసల్యకు యజ్ఞ ఫలాన్ని ఇవ్వగా ఆమె సముచిత నిర్ణయంబును గైకొని తోటి సహోదరీమణులైన సుమిత్ర, కైకేయిలకు పాయసాన్ని పంచియిచ్చెను.

ఓ నిండు శుభ ముహూర్తమందు శ్రీరాముడు కౌసల్యకు, సుమిత్రకు లక్ష్మణుడు, కైకేయికి భరత, శతృఘ్నులు జన్మించిరి.

లోక పావనుండైన ఆ రాముడు సకల గుణాభిరాముడు. అల్లరి ఎరుగనికొంటె పిల్లల మధ్య చంద్రబింబముకంటే మిన్నగా తేజోకాంతితో ప్రజ్వరిల్లుతూ పసిడి వాక్కులతోడి దినదినాభివృద్ధి పొందెన్.

ఇటు కాల చక్రము తిరుగుచున్న తరుణంలో నొకనాడు వశిష్ట మహర్షికి బద్ధ శతృవైన విశ్వామిత్రుండు ఆయోధ్యకు ఏతెంచెను. మహా కోపిష్టి అయిన ఋషిపుంగవుని గాంచి రాజైన దశరథ మహారాజు పరుగు పరుగునవచ్చి విశ్వామిత్రునికి సాదరంగా స్వాగతం పలికి, అర్ఘ్యపాదములొసగి సింహాసమున ఆశీనుల జేసి ఆయన పాద పద్మములను పన్నీటితో శుభ్రముగావించి నీటిని శిరస్సుపై చల్లుకొనెను. కొద్దిసేపయిన పిమ్మట వినయ విధేయ తలతో దశరథ మహారాజు ఇలా విశ్వామిత్రునిగాంచి స్వామీ తమ రాకతో అయోధ్య పావనమాయెను. తమకు ఏమి కావలయునో

సెలవిస్తే సమకూర్చగలనని దశరథుడు పలికెను.

ఆ క్షణమందే విశ్వామిత్రుడు దశరథునితో రాజా! ఆకాంక్ష నామది నుండి వెలువడిన క్షణంలో నీవు ఒప్పుకొని నాకాంక్షను నెరవేర్చగలవా! లేదా వాక్కు మరల్చెదవా? అని ప్రశ్నించెను,

స్వామి! తమరు నా ప్రాణం సైతం కోరితే ఇవ్వగలవాడను దయచేసి మీ ఆకాంక్ష వెల్లడింపుడని ప్రార్థించెను ఆ సమయంలో రాజస్థానంలో వశిష్ఠుడు కూడ ఉన్నాడు. వశిష్ఠుని వైపుగాంచి రాజా! నేను ఓయజ్ఞం తలపెట్టితిని దాని రక్షణార్థాం నీకు అత్యంత ప్రియమైన శ్రీరాముడు, లక్ష్మణున్ని నావెంట కొలది దినంబులు పంపవలసిందింగా కోరెను. పిడుగుపాటువలె వెలువడిన హృదయ విదారకంతో దశరథుడు తల్లడిల్లుతూ! గురువర్యా ఏమిటి నా ప్రాణ ప్రదమైన శ్రీరామున్ని వదలి నే జీవించలేనని పలుకుచూ, కన్నీరు మున్నీరుగా ఏడ్వసాగెను. వశిష్ట మహర్షి దశరథున్ని వారిస్తూ! రాజా విధి నీ హస్తమందు లేదు. ఇది మన మంచి కోసమేగానీ ఏమీ కాదు. ఎందరో అసురుల దౌర్జన్యాలకు గండివేస్తూ భూ మండలంపై ప్రజలు ఆనందంగా జీవించడానికే అవతరించిన అవ తారపురుషుడైన ఈ రాముడు కారణ జన్ముడు. నీ రాముడు రాండవులకు ప్రస్తుతం వెళ్ళక తప్పదని శ్రీరామున్ని, లక్ష్మణున్ని విశ్వామిత్రుని వెంట సాగనంపడానికి వశిష్టుడు వప్పించగా! దశరథుడు హృదయాన్ని శిలగా మార్చుకొని పుత్రులను విశ్వా మిత్రుని వెంట సాగనంపాడు.

సర్వ విద్యలను ఔపాసనపట్టిన విశ్వామిత్రుని వెంట బయలు

దేరిన చిన్నారులుగా కనిపించిన ఆ అవతార మూర్తులు నవరూపాల ప్రతిమలవలె శ్రీరామ, లక్ష్మణులు కారడవుల్లో ప్రవేశించారు. అయోధ్య నుండి బయల్దేరిన త్రిమూర్తులు దండకారణ్యములో ప్రవేశించారు. నేటి భారత దేశంలోని ఆంధ్రరాష్ట్రం కరువుకు పేరెన్నిక గాంచిన అనంతపురం జిల్లా తాడిపత్రి ప్రదేశాన్ని చేరుకుంటున్న సందర్భంలో గగనం గర్జించి చిల్లుపడిందా? అనేంతటి మెరుపు కాంతితో భయంకరమైన శబ్దాలు వెలువడ్డాయి.

నరవాసనంటూ భయంకరగా గర్జిస్తు దాదాపు పది అడుగుల పొడవు గల రాక్షసి అయిన ఒక వికార స్వరూపిణి త్రిమూర్తులకు చెంతగా వచ్చి నిలచింది రాముని ఉద్దేశించి విశ్వామిత్రుడు రామా! ఈ మాయావి పెరు తాటకి. ఈ అరణ్య ప్రాంతాన్ని సందర్శించే వారందరిని చెగోడీల్లిలా నమిలి మ్రింగివేస్తుంది. బాణాన్ని సందించి సంహరింపమని ఆజ్ఞాపించెను. అంతట రాముడు ఆర్యా! ఓ స్త్రీని సంహరింపుమని ఆజ్ఞనొసంగుచున్నారు. ధర్మాధర్మ విచక్షణాన్ని కోల్పోవడం అధర్మం అని తమరెరుగుదురుగదా! అని రాముడు గురువును ప్రశ్నించెను. రామా, శత్రువు స్త్రీ అయినను పురుషుడైనా అందులో అసురజాతికి తాము ఆహారం కావల్సిందేనా! దుష్ట రక్షణ సంహారం దృష్టిలో వుంచుకొని రాజ ధర్మాని ప్రజా శ్రేయస్సు కాంక్షించి యువరాజు ఇలా ఉచ్చరించడం సంబుగాదని ప్రబోధించెను. అప్పటికే అస్త్రులు చాస్తు ముగ్గురిపైకి వస్తుడంతో విధిలేని పరిస్థితినందు శ్రీరాముడు విల్లంబులందుకొని బాణం వేసి సంహరించెను. తాటకి సంహారనంతరం! ....

యాభై మైళ్ళు నడచి ప్రస్తుతం గుత్తిగా వెలసియున్న గౌతమపురమందు గల సాయిబాబా దేవాలయ శిఖరముపై రామ లక్ష్మణ, విశ్వామిత్రులు విశ్రాంతి గైకొన్నట్లు తెలుస్తోంది. ఈ పర్వతమును పూర్వం శతలింగ పర్వతమని వ్యవహరించెడివారు. ఇప్పటికి రామలక్ష్మణులు గోళీలాట ఆడిన గుర్తులు ఈ శిఖరంపై వున్నాయి.

ఇలా మువ్వురు నేటి ఉరవకొండ నియోజక వర్గంలోని పెన్నోభిలం దేవాలయ ప్రాంతాన్ని సందర్శించి నరసింహస్వామిని దర్శనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికి అలనాటి రాముని జ్ఞాపకాలు ఇక్కడ లభ్యమవుతున్నాయి. అలనాటి ఆంధ్రదేశం నుండి దక్షిణ భారతావనిలో పయనించి చెన్నపట్టణానికి (నేటి మద్రాసు) సమీపంలో గల ప్రాంతంలో విశ్వామిత్రుని ఆశ్రమం నెలకొని వుంది.

లంకాదీశుడైన రావణుడు ఆజ్ఞవల్ల బ్రాహ్మణులు, ఋషులు ఏ యజ్ఞం నిర్వహించిన తాటకి తనయులు జంతు మాంసాన్ని, రక్తాన్ని యజ్ఞ గుండాలలో వేసి భ్రష్టు పట్టించేవారు.

ఈ విషాయాన్ని క్షుణ్ణంగా శ్రీరామ, లక్ష్మణునికి వివరించి విశ్వామిత్రుడు యజ్ఞం గావించడానికి సన్నాహాలు ప్రారంభించాడు.

రాముని అసాదారణ విలువిద్య వల్ల యజ్ఞగుండం పై బాగం అంతయు నీటిచుక్క పడకుండా అడ్డుకట్టను శరములతో పూరించిరి.

విశ్వామిత్రుని యజ్ఞ భంగమొనర్చ తాటకిపుత్రులు చూడిన దాటకమంతయు గాంచిన రామలక్ష్మణులు మేఘాలచెంత దాగిన

వారిని సంహరించారు. యజ్ఞం నిర్విఘ్నంగా నెరవేరడంతో సంతసించిన విశ్వామిత్రుడు రామునికి, లక్ష్మణునికి కామరూప, విలువిద్య, పరకాయ ప్రవేశ విద్యలతోపాటు శక్తివంతమగు అస్త్రాలను బహూకరించి అయోధ్యపట్టణానికి తిరుగుప్రయాణం కట్టు సమయంలో వేగులవాడొకండు చెంతకుచేరి మహర్షి జానకిమాత అగు సీతమ్మ స్వయంవరాన్ని జనకమహారాజు వచ్చే పౌర్ణమి నాడు నిర్వహించనున్నారు. తమరు తప్పక హాజరు కావలయునని తెలియజేయమన్నారని వివరించెను.

జానకి వివాహమహోత్సవం

శుభలక్షణాలు ఒలికించడంతో పులకరించిన శుకపికములు ఆనందంగా సంధ్యా సమయంలో పురివిప్పి బహుభంగిమలలో లయ నాట్యం చేయనారంభించాయి.

రామా! నీకు త్వరగా వివాహఘడియప్రాప్తి అవునున్నదని రామలక్ష్మణుల తోడ విశ్వామిత్రుడు మిథిలానగరానికి పయనం సాగించెను.

మిథిలానగరంలో ఒక్కఅంతపురమే గాదు రాజ్యమంతయు పచ్చని తోరణాలతో వెలిసాయి. సీతను మనువు ఆడాలనే అభిలాషతో శత్రు,మిత్ర దేశాధినేతలు తరలి వస్తున్నారు. వచ్చిన రారాజులకు, సామంతరాజులకు, మంత్రిపుంగవులు, సైన్యాధిపతి సకల రాచమర్యాదలు నిర్వహిస్తున్నారు.

అంతఃపురమందు కల్యాణియగు సీతను చక్కగానలంకరించారు

ముద్దుగుమ్మ అయిన సీత దర్పణం ఎదుట నిలబడి తన అందాన్ని చూస్తూ మురిసిపోతోంది. మత్స్యకంటివలె అక్షులుగల్గి, సింగంవంటి నడుముగల్గి లేత తామర పుష్పముల హస్తములతో చందమామవంటి ముఖచ్ఛాయతో, చిలకకుగల నాసికముతో వాగ్రహంకు చెందిన కంఠంతోలేడిలా నడకవేయుచూ పాద పద్మములకు రాసిన గోరింత ఆకుల రసాన్ని తడిమిచూస్తూ తనకోసం దివినుండి దిగివచ్చిన ఆ మన్మథ స్వరూపుడయిన రామున్ని ఎప్పుడు ఏక్షణం కంఠంలో హారం ధరింపజేసి మనువాడవలెనని నాలోచించుచుండగా!

ప్రియ చెలికత్తె లలిత చెంతకుచేరి జానకి నీవు ఆరాధించే ఆ రాముడు పుర వీధులనుండి ఏతెంచుచున్నాడని తెలిపినంతనే తనకు తెలియని వ్యామోహమో! లేక గతజన్మ సుకృతమో రాముని మనసారా తిలకించవలెనని అంతఃపురంపై నుండి తిలకించసాగెను. ఆ రాముని మనోధ్యాముని తిలకించే జనులు ఇలా అంటున్నారు. రాఘవా! నీ పాద ధూళిసోకిన శిలనే అతివగా మారెనట, నీ ముఖ తేజస్సుగాంచినంత పుణ్యప్రాప్తి కలుగునట. అలా అంటున్న వాక్యాలు సీత వీనులందు పడినవి.

సీత చెంతనున్న చెలికత్తె రామునిగూర్చి ఇలా వర్ణిస్తున్నది
"లతాపుంగవుండు, అయోధ్యాధీరుండు, మదగజముల
కుంభస్థలాల పిండిగొట్టు శౌర్య ధాముండు,
అమృతా రస, లావణ్య,హారిరూప కాయుండు,
నీల మేఘశ్యాముండు, నీ కడ పతి దేవుండు.

అని పలికిన చిలక పలుకులకు సీత కొంత కోపంతొ వెనుకకు తిరిగి

మందహాసము చేసెను.

రవి తేజుడయిన సూర్యుడు పడమర అస్తమించెను. విశ్వామిత్ర,రామ,లక్ష్మణుల సాదరంగా ఆహ్వానించి విడది ఏర్పాటు చేసాడు జనకమహారాజు. అప్పటికే రాజుఅస్థాన ప్రదేశంలో పట్టు పరుపులు పరచిన ఆసనాలు, బంగారుపూతల స్తంభాలు, పచ్చని తోరణాలతో కలకలలాడుచుండగా

ఈశ్వరేక్షతో లభించిన గాండివాన్ని అష్టదిగ్గజులైన మహాబలులు బండిపై తీసుకొనివచ్చి అస్థానప్రదేశంలో వుంచారు. గాండీవాన్ని తిలకించడానికి ఏతెంచినపౌరులలోనిమహిళలు కొందరు ఇలా ఆశ్చర్యాన్ని వ్యక్తపరుస్తున్నారు.

"బంతిరాటనాడె చిన్నారిప్రాయమందు, వలపుపువ్వుల,
జవ్వని చిట్టిసీత, పంచవరములచెంత ప్రాయం
గలినపుడు, బంతి,గాండీవం క్రింద జారి
తరిలినపుడు ఎడమచేతితో ఎత్తి సీతప్రక్కకు నెట్టినదట"

అటువంటివీరవనితకు తగినవరుడు ఆహరిమినహా ఎవరు సాటిరారు గదా? నూపదనాలుగు భువనములందు అంటూఇంతులు అంటున్నారు.

రాజువెల్లరు ఆసీనులైవున్నారు. నారదమహర్షి రెచ్చ గొట్టడంవల్ల లంకాదీసుడైన రావణాసురుడుసైతం ఒకోదీరోత్తమ యువరాజుల కామరూపవిద్యచే సలంకరింపబడి ఆసీనుడై వున్నాడు.

విశ్వామిత్రునికి ఎడమవైపున లక్ష్మణుడు, కుడివైపున రాముడు ఆశీనులైరి ముహర్తపు గడియలు సమీపించసాగాయి.

సీతను చక్కని నూతన వధువుగా అలంకరించి, ఆమె

ద్విహస్తములకు పుష్పమాలను అందజేయగా ఆమె వెంట ప్రియసఖి అయిన చెలికత్తెతోడుగా తన పితృదేవులైన జనకమహారాజు ఎడమచేతివైపున నిలచివుందిసీత.

ఆస్థానమంత్రివర్యులులేచి ఇక్కడికి మామాటను మన్నించి విచ్చేసిన రాజులాలా! సీతను వరించాలనేకోరే దీరోత్తములైన ఏవరైన ఎదురుగాఉన్న గాండివమును పైకిఏత్తి విల్లుఎక్కు పెట్టి కుండా శక్తి సామార్ధ్యంతో వింటిని విరుచువారిని మా చిన్నారి తల్లి అయిన సీత మనువు ఆడుతుందని ప్రకటించెను.

వరుస క్రమంను వీడి ఒకరెనుక ఒకరు ఎందరెందరోగాన ప్రయత్నింపడానికి సైతం వెనుకంజవేసిరి. కేవలం లంకాదీసుడైన రావణుని వంతురాగ గాండీవం చెంతనిలిచి సీతవైపు ఆశ్చర్యంతో గమనిస్తు ధ్యానముగ్దుడై గాండీవంను పైకిఏత్తగా పొరపాటున జారి మీదపడెను.

ఆక్షణంమందె విశ్వామిత్రుని సైగతో రాముడు అతిత్వరగా గాండీవం చెంతనిలచి గురువర్యులను హృదయంలో ద్యానించువేళ, గాండీవం కాయం మీదనుండి తొలగించు పనినిచేపట్టక లజ్జతో రావణుడు అదృశమాయెను.

అదృశ్యపు చిత్రమునుగాంచిన సర్వులు ఖిత్తరపోయిరి. ఎవరో దేవతాపురుషుడుగా భ్రమించిరి

శ్రీరాముడు గాండీవంను హస్తములోనికి గైకొనిసులువుగా వింటినిగల త్రాడును శక్తి కూడ గట్టుకొని మీటెను. గాండీవం పెళపెళమనివిరిగెను. సీత పరుగుపరుగునవచ్చి రాముని కంఠాన

పుష్పమాలను దరింపజేసెను. దివినుండి ఈశ్వర, బ్రహ్మదేవేంద్రాది మొదలగు దేవతలు పూలవర్షాన్ని కురిపించారు.

సీతారాముల వివాహానంతరం జనకుడు, దశరథునికి వార్త పంపగా దశరథుడు మిగిలిన కుమారులైన లక్ష్మణ, భరత, శత్రుఘ్నులకు కలిపి ఒకే ముహూర్తంలో వివాహాలు జరిపించెను.

నవ్వుతూ నడియాడుతు నాలుగేళ్ళు గలగలమని గడిచిపోయెను.
ఎవ్వరికి తెలియని అపశకున గడియలు తారుమారు అయ్యెను.

ఏకాంత మందిరమందు దశరధుడు చిన్నారి సతియగు కైకేయి మాత్రమే ఉన్నారు. వృద్ధుడైన దశరధునితో ముద్దుముచ్చటలాడిన కైక స్వామి తమరు ఏమి అనుకోకపోతే ఈఏకాంత సమయమున ద్వికాంక్షలు నామేనులో నిల్వక తారసపడుతున్నవి పెదవివిప్పాలని ఆరాటపడుతున్నవి. తమరుకాదనరు అని నే నెరుగుదును, కోరికలు కోరుకొమందురా అని వినయవిధేయతలు ఒలకబోసి బ్రతిమిలాడెను శత్రురాజుల యుద్ధ సమయంబున రథ చక్రము యొక్క చీల జారి పోగా చెంతనున్న భార్య కైక ఆమె చిటికిన వ్రేలు వుంచి ధైర్య సాహసం చేయడం, యుద్ధానంతరం ఆమెకు కోరకనే ద్వికాంక్ష వరాలు ప్రసాదించడం వీలు..డి తనకాంక్ష నెరుగుదురని అలనాటి ముద్దుల సతి కైక పలుకులు తిరిగి వినబడిందిజేసెను.

మైమరచి ఆహ్లాదంలో కైకతో మహారాణి నీకోరిక, పలించినది కోరుకొమ్మని ప్రాదేయపడెను. కోరినపిదప మన్నింప వలెనని ఒట్టువేసి ఇలా తనహృదయంలో కాంక్షలను వెల్లడించె శ్రీరాముడిని దశ చతుర్థ వర్షంబుల కానలకుపంపి తన పుత్రుడైన

భరతునికిన్ పట్టాభిషేక్తము గావించవలెనని మనవిజేసెను.

రాజ్యం వీర భోజ్యం ఏ వీరుడైన శక్తి సామర్థ్యములచే రాజ్యం నేలవచ్చునుగాని కరుణామయుడు అర వీర భయంకరుడు సాధు పుంగవుడు కరుణామూర్తి యగు నారామున్ని ఎలా కారడవుల పంపవలెననని దుఃఖించెను. పుణ్యకాలము ప్రాప్తించినసమయంలో ముక్తిమార్గం, భవిష్యత్తు దోరణులు గోచరించునట.

ముని పుంగవుల శాపం ఇటు ఏతెంచెనా అన్యం పుణ్యం ఎరుగని బాలునిగానక హస్తినని భ్రమించి శబ్దబేధి విద్యచే విడచిన శరము బాలుని ప్రాణం తీయగనేల, దాహం తీర్చంగ వెళ్ళినతనను శ్రవణుని తల్లిదండ్రులు శపించనేల అటు ఆశాపం ఇటునాప్రాణానికి హాని కలిగినేనని దుఃఖించుచుండెను.

పితృదేవుని దుఃఖం గాంచిన రాముడు మాతృసమానుర్రాలైన పిదతల్లి మాటలు గ్రహించి పితృదేవులను నొదార్చి కానలకు పయనింప సిద్ధమయ్యేను.

తల్లి కాంక్షలు వెల్లడించిన సమయంబున నగరమందు భరతుడు లేడు. "కట్టుకున్నవాడు కారడవులకేగిన, కాలిబాటపై చేరిన కొంగుగల పడతి పతికాలి బాట వెంట నడువవలెనని నీతి ధర్మంబుల్ నెరింగిన జానకి పట్టు పీతాంబరములను వీడి పతి వెంట పయనంబునకు నారచీరలు ధరించిసిద్ధమాయె. రామున్ని అడవులకు పంపమని మీ మేనత్త కోరినదిగానీ నేనూ నిను విడవనమ్మా నా పలుకులుగానమ్మ అంతఃపురం వీడివెళ్ళకమ్మ అనీ ప్రాదేయపడిన కౌసల్యకు కన్నీరు తప్ప పన్నీరు మిగిలించలేదు సీత.

"పితృ ననంతరం సోదరుడే దైవమని భావించెడి లక్ష్మణుండు
పట్టు పీతాంబరంబులు వీడనాడి నార వస్త్రంబులు ధరించె
రాముని చెంతనిలచె వైకుంఠ మందు విష్ణు, లక్ష్మికి
పాన్పుగా నున్న
విషయము పగటి స్వప్నంబుగా గాంచి పయనమయ్యె"

సతి అయిన ఊలాచి కంటకడగండ్లు ఉంచుకొని నాథా ఉన్న దిక్కు నీవు వెళ్ళగా నే నెందుకు ఈ అంతఃపురమందు ఉండవలెను. నను తమ వెంట తోడ్కొని వెల్లండని బ్రతిమలాడెను. అప్పుడు సుకుమారి అయిన ఊలాచితో పతి అయిన లక్ష్మణుడు, విధి చట్రశక్తిని వెరగుదు. పదనాలుగు వర్షంబులు నిద్రాదేవి నిను ఆవహించనున్నట్టి కోరికను తలంచుకో! నప్పటికినే కానలకు తరళి మరళి వచ్చెదని ఊరడించెను. హృదయేంద్రుని మనవి తన ఉదర పోషణగా తలంచి నిద్రదేవిని ప్రార్థించి మత్తు ఒడిలో జారిపోయెను ఊర్మిళ,

సీత, రామ, లక్ష్మణులను ఆయోధ్య దాటించిన కురువృద్ధులు పిన్నలు, సోదరి సోదరులు పుర పౌరులెల్లరు తిరుగు పయనం గట్టిరి అందరికి వీడ్కోలు పలికిరి. అయితే కొందరు మాత్రం రాముడు తిరిగి వచ్చేవరకు మరలి వెళ్ళమని శపథం జేసి అక్కడేవుండిరి,

అమ్మా! సీతమ్మ నీకు కష్టంబులు ప్రారంభమాయెనమ్మ! ఎక్కడో జనియించి మరి ఎక్కడో పెరిగావు. లలిత కోమలంటై వెలిగావు తల్లీ! రాజభోగాలు సృజించే సీతమ్మనీ రామయ్య వెంట కారడవుల పయనమా! తల్లీ కారడవుల పయనమా! అడవి తల్లి

ఒడిన ఏల జారితివో నీ కింక రాముడే నీకు దిక్కమ్మ అంటూ శరీరవాణి పలికెను, దండకారణ్యము సమీపించె, చేరువులో ఓ పల్లెరుకాయ తొక్కిన సీత "అమ్మా" అని కెకవేసెను. పటపట మని భూదేవి అమడదూరంలో ప్రత్యేక్షమై దృశంబును భోజన ప్రియులైన మండోదరకి నాసికంబున అహారం తరళి ఎక్కుళ్ళు గనెను. వెంటనె ప్రియరాముడు జానకీ పాదంబు తాకి పల్లేలు ముల్లును తొలగించెను. అనూరాగంబునజానకి రాములు ముందు వెళ్లగా లక్ష్మణుడు వారి నీడననడచివెళ్ళను.

దండకారణ్యమందు పర్ణకుటిరాన్ని రామలక్ష్మణులు నిర్మించి అచ్చటకాలం వెళ్ళబుచ్చసాగిరి ఇలా దశవర్షంబులతో కూడి ద్వివర్ష అష్టమాసంబులు కాల చక్రంబులో దొర్లపొయెను దండకారణ్యములో వింతవింత జంతువులు, పక్షులు ముగ్ధరాశు లకు పసందైన పుష్పాలు పక్షులు దర్పణం పట్టి సెలయేర్లు ఇలామనోహరంతటిని ఆంరింపజె... అంకాధిశ్వుడైన సోదరి శూర్పణఖ దూర ప్రాంతల మనోహరాన్ని తిలకించపలెనన్న కొక్షతో కామరుపవిద్యతొ అందాల భామగా మారి దండకారణ్య ప్రాంతానికి విచ్చెసెను. శూర్పణఖా నొకసెలయేటిలో జలక్రీడ డలాడుచుండగా రమణియమైన కవ్వించె అమృతమై గుబిలించె సువాసనలు ఆమె నాసికపుటలము జేరె ఎమి అంత చక్కనైన వస్తూవువేది అంటూ గబాలున పైకిలెచి వలువలను సరి చూచికో కుండా పైట కొంగును ప్రక్కకు విడచి చెంగు చెంగున కొంతదూ

రమణీయ మైన స్వప్నముగా, మేఘసింధూరమై, వీణానాద స్వరంగా, రాముని పిలుపుతో చెంత చేరుతున్న సీత ఒరవడిని, గాంచి మహోన్నత రూపినియై ఒడలు మైమరచి రాముని చెంత నిలచె" రమ్య మనోహరమైన చెలుడొక్కడుండిన నా జన్మ ధన్యము నొనరించుకొనదానను నని భ్రమించి

మోమున రాముని గాంచి, ఎప్పటి చిన్నవాడవో గగనము నుండి ఊడిపడ్డ మన్మథుడవో, నాకంటపడిన రాసలీలా మృతుడవో, నను దరిచేర్చి, మనోహరంబైన ఈ పచ్చిక బీళ్ళల్లో అచంచల దృఢ సాన్నిధ్యంబుగా, విహరింపుటకు తోడుగా నిలచి జోడుగా కలసి... మా,

ఏవరవు ? నీవు ? ఎవరవు నీవు అంటూ పలుమార్లు రావణబ్రహ్మ సహోదరి ప్రశ్నించిన పల్కని రాముని గాంచి శూర్పణఖ ఇలా అంటూ దొరచూపులవాడిని, శ్వేత పత్రముల్లా వంటి అధరములు గలవాడివి, వలచి చెంత చేరిన కన్యను తలవని తలంపుగా కౌగిలిలో బిగింపని వాడివి అనుకోను రమ్మి రమ్మి చెంతచేరి కవ్వింపమని ప్రాధేయపడెను కాని రాముడు పలుకలేదు.

సీత ఆశ్రమందు కేగెను రామునితో కామినీ ఇలా అంది ఓఅందాల పురుష నీవెవరవు, నన్ను మనువాడుము ఈ పదునాల్గు భూమండలము లకు చక్రవర్తి నిజేసెదని ఊరింపజేసెను, అలాఎంత గానో ఉడికించెను ఆనందములో ఒడలు మైమరచి శ్రావ్యమైన గీతాలను లయబద్ధమైన రాగాలను ఒలికించెను. అయినను

రాముడు కన్నెత్తైనా గావించలేదు. రాముని మనోజ్ఞతు సీత మైమ రచి ఆనందపరవశురాలయ్యేను. ఎంతనయిన చలించని అతనిని గాంచి ఓ నవయువక నన్ను నీకౌగిలిలో బంధించుకోమని బ్రతిమలాడెను.

ఈ దృశ్యము పూలకేగిన ఊర్మిళాపతి గాంచి పరుగు పరుగున ఏతెంచి ఓమాయావి ఇటురమ్మని వలుకగా! లక్ష్మణుని వైపుతిరిగి శూర్పణఖ ఏమి? ఇతడు మీసోదరునికి మనువు అయినట్లు వున్నది. నీకు మనువు లేనట్లు నగుపించు చున్నది. నీవు మనవాడెదవా అంటూ లక్ష్మణుని చెంతకేగెను.

సోదరుని సైగతో లక్ష్మణుడు ఒరనుండి చురకత్తిని లాగి శూర్పణఖ నాసికము, చెవులను తొలగించెను కోరినకాంక్ష నెరవేరక జరిగిన అవమానము పరాభవము కలిగిన తక్షణము శూర్పనఖ అనుప రూపము ధరించి అదృశ్యమయ్యె.

ఈ దృశ్యము గాంచిన జానకికికొంత మేను జలధరించెను. విధి వైపరీత్యము ఎలా కొనసాగునోనని భ్రమించెను. నవగ్రహంబులను పాదాలతో త్రొక్కుతూ స్వర్ణ సింహాసనంబుపై ఆశీనుండు కాబోయె రావణబ్రహ్మ సోదరా! అన్నవాక్యము వీనులవెంటబడి దిగ్గున శిరమెత్తి గాంచెను. వికారవతియైన సోదరిముఖమ్మును కన్నీటి సెలయేర్లు గలగలమని పొంగసాగెను. నెవరిబిడ్డ వారికి ప్రియంసుర, అసుర నెవరయిన నెవరయిన నొకటిగదా!

సోదరీ! ఏమయినది తల్లీ ఈకిరాతకమెట్లు జరిగిందని రావణుడుపశ్నించె సోదరా! భూలోకమందుగల దండారకారణ్యం నందు నే సంచరించువేళ మనోహరంబయిన పురుషులను గాంచి తిన్, చెంత చేరి మనువాడుదువా? నని పల్కితిన్ గోపించిన వారున్ ఇలా పరాభవించితిరనీ వ్రణమిశ్శేచు

రావణుని కంట అగ్నిహోత్రుడు ప్రజ్వరిల్లెను. "ఎంతటి దురాంతులు లెవరయిన గానిన్ అంతటి భీరులను ఈ భూమండ లమందు నెచ్చట దాగినను విడ్చక రంప పుగోతకోసి నిచ్చటికిన్ రండటంచు భటులకు అజ్ఞాపించెన్ రావణాసురుడుః

ఐనా తనసోదరి మహాపరాక్రమశాలి నంటిని యువతిని పరాభవించిన వారికి తాను పరాభవించి ముప్పతిప్పలు పెట్టవలె నని తలంచెను.

సోదరి పలికినపలుకులను బట్టి వారికోపాటు ఓ అందా లరాశి సుందరి తెలుసుకొని ఆమెను చెరపట్టాలని తెలుసుకొని మారీచుని గాంచి మారీచి పసిడిజింగా మారి దండకారణ్యమందు

ఎవరో మనోహరులయిన ఇరువురు పురుషులు ఓ అందాల రాశి నచట జీవనమొనర్చు చున్నారని నా సహోదరి పల్కులు. నిం టివిగదా? రసలసమై మనోభరితమై నా సహోదరికి జరిగిన అవ మానమునకు ప్రతీకార మొనర్చిన సోదరుడెందుకని నా మనంబు కుతకత లాడుచున్నది. అందువలన నీవు స్వర్ణపు జింకగా మారి ఆ అరణ్యమంత విహరింప ప్రారంభించి ఇరువురు పురుషుల లో ఒకరిని దూరముగా కొనిపోవలయును. తద్వారా మనోహరమై న ఆచెలిని నే చేపట్టుటకు అడ్డుతగులువాని శక్తిని జయింతునో సంహరింతునొ జరుగును.

వారి పోలికలను బట్టి, దూతలందించిన సమాచారము ను బట్టి వారిలో లక్ష్మణుడు ఉన్నాడని తెలిసెను. నీ వెంటపడే వ్యక్తినిగాక మరొకవ్యక్తినికూడ దూర ప్రదేశంబునకు నీవుచేరిన పిదప లక్ష్మణా అని కేకవేయుము. అంతటితో ఇరువురు పురుషు లు దూరంకాగా చెంతనేచేరి అజవరాలిని నేను హస్తగతం జేసికొ ని లంకానగరానికి కొనితెచ్చెద అంటూ దండకారణ్యము నందు గల పర్ణశాల చేరువలో సంచరించుము. అని ఆజ్ఞాపించెను.

పర్ణశాల వద్ద గుమికూడిన పుష్పమొక్కల చెంతజానకి రాములు ఆశీనులయి ప్రకృతి అందచందాలను తిలకించు చున్నారు. లక్ష్మణుడు అల్లంత దూరంలో విల్లంబులు చేతపట్టి కాపు కాయుచుండెను.

మారీచుడు మాయావిద్యాలోలుడు కామరూపుడైనవాడు బంగారు లేడిగా మారి సీత అక్షులకు మాత్రమే కన్పించునటుల భూమిపై దిగెను. చెంగుచెంగున గంతులు వేసెను. సీత వైపు కన్నెత్తి చూచెను. అవును రావణుడు పల్కినట్లు ఈమెఅందాల ధరణి అని మారీచుడు హృదయమందు అనుకొనెను.

ఓరకంట తనను గాంచుచున్న లేడినిగని జానకి నప్పటికి తన ఒడిలో తలవాల్చిన పతిదేవునితో ఇటుల పల్కె. నాథా నటుల గాంచుము. ఒలపు లొలికించి పసిడి రూపమందు కన్పించు లేడిని గాంచుము. ఎంత మనోహర, లావణ్యము ఒలికించుచున్నది. వీలయితే ప్రాణం తొలగించక, హాని తలపెట్టక లేడిని నా వశం గావించెదరని కోరెను.

పంచభూతముల సాక్షిగా వివాహానంతరం పదహారు వర్షంబుల ఆనంతరం చిరుకోరికకాంక్ష కోరిన కోరికను మన్నించి రాముడు విల్లంబులు అందుకొని లక్ష్మణుని పర్ణశాలవద్ద గడుపుమనికోరి బంగారులేడివద్దకెళ్ళెను రాముడు. విల్లంబులందుకున్న మరుక్షణము ప్రాణభయముచేత లేడిరూపియైన మారీచుడుదారితప్పించు ప్రాంతములోనికి వెళ్ళిపోయెను.

తప్పించబోవు లేడినిగాంచి చిరుకోపముతో రామబాణంబును విడువగా రామా! లక్ష్మణా! నటంచు మారీచుడు లేడిశరీరంబు వీడి నిజరూపిఘుడయి మృతిచెదెంను.

లక్ష్మణా నటంచు శబ్దమునువిని సీత తల్లడిల్లెను, హృదయారవిందమై విద్వసాగెను. లక్ష్మణుడు సీతను ఊరడింపసాగెను ప్రాణనాథునుకేదో అపదనొచ్చెనని భ్రమించె. నాథా! నాప్రాణనాథా! అంటూ సీత దుఃఖపడసాగెను సీతతోలక్ష్మణుడు అమ్మా సర్వలోకా గుణాభిరాముడయిన మా అన్నకు ఎలాంటి ఆపద కలుగదు తమరు ఓదార్చునట్టివారు. ఇటులదుఃఖిప తగదుమీకు

సాక్షాత్తు విష్ణుపుంగవులు. నాసర్వేశ్వడయిన అరాముడు కరుణామూర్తి కాగా ఆయన అయుస్సు ఆయనచేతుల్లో వున్నది, గానీ పరులచేతులలోగానీ, మృత్యువు చేతులలో సైతములేదు. కనుక దు;ఖసాగరమునువీడి ఆనంద పరవశులు కావలయుననీ కొరెను అటుదు;ఖపరవశమై పలుపులు వినిపించచుండ నేను ఆనందముతో వుండుట సాధ్యపడనీ విషయం. తక్షణం నీవుతరలి వెళ్ళి నానాథునికి ఏమయినదో తెలుసుకొనీ తిరిగిరమ్మని ఆజ్ఞాపించెను ఆసమయములో పైపలుకులే తిరిగితిరిగి వివరించు చున్న తిరిగి లక్షణునితో సీతఇలా అనసాగెను.

లక్ష్మణా ఊపేడింపవచ్చు ప్రాణం బోవకముందు మీ సోదరుని కేమో అపద కల్గెనెమో తర్యితముగా నీవేళ్ళి రక్షింపు మాయ్యా యనని కోరెను.

వదిన అక్రందనకు అడ్డుపల్కని లక్ష్మణుడు అమ్మా మీ వాక్కులు సదాస్వీకరిందచెను నామనవి మన్నింపుడు. ఆశ్రమం వదిలి బయటకు బయటకు రాకుండుము వచ్చిన ఒకవేళ నే గీచిన త్రిరేఖలు దాటక తల్లి అంటూ విల్లంబుధరుడై ము దుకు సాగిపోయెను.

రావణుడు జంగమదేవర రూపియై ఆ సమయంబున బిక్షాటన కోసం పర్ణకుటీరము చెంతగల త్రీరేఖలను దాటవలెనని పాదము మోప ప్రారంభింపగా అగ్నికిరణాలు ప్రజ్వరిల్లెను. శక్తి అని హ్మా మని భావించినశివభక్తుడైన రావణబ్రహ్మ రేఖలు ఈవల మాతా బిక్షందేహిననీ గట్టిగాపలికెను.

జంగమదేవర పిలుపువిన్న జానకి, ఆరణ్యమందు లభించిన ఫలములను ఓపళ్ళెరమందు ఉంచి త్రిరేఖల ఈవతల దానం ఇవ్వసాగెను సీతపుగాంచిన రావణుడు ఖిన్నుడయ్యెను సీత స్వయంవరమందు గాంచినది ఈమెనెగదా! అచ్చం! నాభార్యవలె ఉన్నదే! అని తలంచి ఏమయినను శక్తి వలెగల్గిన ఈ మహాఇల్లాలి పాతివ్రత్యము పరీక్షించవలె, ఈమె పతిదేవుని శక్తిచూచెదన్ ననీ వేదపుటలు త్రిప్పినట్లుసీతవైపుతననిజస్వరూపమును తెల్చుటకు సిద్ధుడయి మాతా, బిక్షాటన రేఖల నీవల స్వీకరించేదనని

పలికెను. లేనిచో తిరిగివెళ్ళెదనని గర్జించెను. భిక్షంబెట్టక విడిచిన చోపాపము వరించునని జానకీభమిని రేఖణదాటి ఈవలజొచ్చెను

అంతన రావణుడు అసురరూపము దాల్చెను అసురు డని తెలుసుకున్న సీత మూర్చిల్లెను జానకిని తాకని రావణుడు షష్టిపాదముల పొడవు, లోతుభూమినీ పె లించి గగనమందు పయనింపసాగెను కొద్ది క్షణములకు స్పృహవచ్చి సీతగాంచెను. రాక్షస మాయలోబడి బిడ్డ అయిన లక్షణుని మాట తిరస్కరించి అవమానించి నందులకు దుఃఖిస్తూ పతినితలచి ఆవేదనతో తను కలుసుకొనుటకు సాధ్యమేనా అనేభావనతో ఏడ్చుచుండెను.

రావణుడు తీసుకెళ్ళు చున్నది అయోధ్యపట్టణ యువ రాణి అని తెలుసుకున్న జటాయువు రావణునితో యుద్ధముచేయ నారంభించెను రావణుడు అస్త్రాలను సృష్టించుకొని జటాయువు హస్తములను ద్విరెక్కలనునరికివేసెను. రామా!రామా! అంటూ జటాయువు నేలకూలెను.

తనను తిరిగి గుర్తించెందుకు వీలుగా శిరోమాణిక్యము మినహ అన్ని ఆభరణములను తొలచి చీరకొంగుచీల్చి అందులో పెట్టి మూటగాకట్టి క్రింపకు పడవేసెను.

అశోకవనమందు జానకి కురులు విడిచి అశోకవృక్షము క్రింద దీనాతి దీనముగా ఏడ్వసాగెను. మధుర లలిత శోభితము లయిన రాజమందిరమందు స్వేచ్ఛగలిగిన పావురమై మనవు వర కు విహరించి తోడు గల్గిన తర్వాత రామునితో జంట పక్షులవలె

అయోధ్యలో విహరించి అలసి, తడసి ధరణిమాత ముద్దుబిడ్డవై అల్లారు ముద్దుగా పెరిగిన వనితయై నాటి చిహ్నములు అక్షులలో కన్పించినంత తలవని తలంపుతో కంట కన్నీరు మున్నీరుగా పెక్కు టిల్లెను.

ఎచట జన్మించితివో, ఎచటబాల్యంబును పూర్తిగావించు కొంటినో ఎటుల మనువాడిన పిదప రామదేవునిచెంత కాలక్షేపము గావించితినో నేడిల కష్టంబుల పాలవుతినె ! నాకోసం వరధాముడు అష్టకష్టకాజొచ్చెనా ! అయ్యో ! నేను ఆయన కష్టాలకు మూలకరణంబైతినె అంటూ గగ్గోలు పెట్టసాగెను.

రావణాసురుని ఆజ్ఞచె రాక్షస వనితలు జానకి రక్షనార్ధ అనియమింపబడి అశోకవనమందు ఉన్న సీత వద్దకు వచ్చి చేరిరి జానకిని ఎగాదిగా చూసిన రక్షశ వనితలు ఈమె సామాన్య స్త్రీ కాదని, తలంచిరి భాధాకరమై మోముతో కన్పించుచున్నా జానికిని గాంచి వారి తల్లి నీవుఎవ్వరవు నీవృత్తాంతమేమని, వినియవిధేయతతో, పల్కిరి అప్పుడు జానకిమాత తన వృత్తాంతమంతయు తెలిపెను.

సీత భాధామృతాన్ని అవగాహన గావించుకున్న, అసుర వనిత ఏది ఎమైనను నరుడు మన మధ్య మనగలగలేరు, ఈ రోజు ఈమె రాకతో తర్వలో మానవసంతతి మన లంకలో పాగవేయక మానరు. విధివిలాసమందు ఎవరు ఏమౌదురో ఎవరికి తెలుసు అయిన మీరు ఓపిక పట్టి దుఃఖింప మానమనీ అమెసీతను కోరెను ఎవరెన్ని చెప్పినను వారిచ్చిన అహారాన్ని సైతం సీతతిరస్కరిస్తూ

శోకిస్తూ రామ ! రామ ! అంటూ పరధ్యానములో ఉంటూ ఉండెడిది. దాంతో అసుర స్త్రీలెల్లరు ఆనాటి నుండి ఆమె కు నిద్రాభంగము గాని ధ్యానభంగముగాని గావించక మౌనంగా నుండెడివారు, అయితే దండకారణ్యమందు మారచి మృతితో వెను తిరిగిన రామునికి సోదరుడైన లక్ష్మణుడు కన్పించెను, లక్ష్మణ ఏమి ఇట్లు ఎతెంచ్చితివి మీ వదిన కాడవుండవలెనని హెచ్చరించి తరళితిగదా అని పనిలి రమ్ము త్వరగా, అంటూ ఇరువురు పర్ణశాల చెరిరి.

పర్ణశాల ఎదుట పుష్పపాదముల లోతుగల గుంతను గాంచి అచట పడివున్న ఫలములను గాంచి సీత తరళ్ళించని భావించి దుఃఖపరవశుడైన రాముని ఓదార్చుతూ లక్ష్మణుడు, రాముని వెంట పర్ణశాల వీడి దక్షిణ దిక్కుగా నడక ప్రారంభించిరి కొన్ని క్రోసులు దారి నడిచిన తర్వాత రామా ! రామా! నన్న శబ్దము లభించు ప్రదేశానికి చెరుకోగా శ్రీరామ నీకొసమె నేప్రాణంబులు సైతము ఒడ్డిరావణునితో పోరాడితిని గాని ప్రాణం దక్కలెదు.

నీ సతీ అయిన సీతను అ దుర్మార్గుడు వెంట తరళించుకోనీ వెళ్ళాడని ఉచ్చరిస్తు ప్రాణలను విడిచెను, దారిలోని జటాయువుకు రామలక్ష్మణులు దహన సంస్కారం గావించి ముందు కు సాగిరి, ఇటువిధంబున ఋష్యేంద్ర శిఖరం చెరువైన కొలది కపిల సామ్రాజ్యం కన్పించెను, ఎటుగాంచిన వానరులే ఓబిలం పై సుగ్రీవుడు, అయన మంత్రి అంజనేయుడు, జాంబవంతుడు,

విల్లంబులు చేతబూని ఎదురువస్తున్న రామలక్ష్మణులను చూసి వాయుపుత్రుడు వారెవరో పసిగట్టి తోడుకొని వచ్చెదనని పలికి బ్రాహ్మణవేశధారియై రామలక్ష్మణుల చెంతకు వచ్చెను, రాముని మనోనేత్రానికి హనుమకంఠహారం కన్పించగా అంజనేయ అనిరాముడు పిలిచెను రామునిపిలుపు విన్నంతనే తనదైవము అని ఎరింగి స్వామీ నన్ను ఈదినంనుండి నీసేవకుడుగా స్వీకరిపుము అనీ ప్రార్థించెను, రామలక్ష్మణులను తోడుకొని సుగ్రీవుని చెంతకేగి తనకు లభించిన నగల మూటను రామునికి సమర్పించెను, అభరణములపై వస్త్రాన్నిగాంచి ఇవిసీతవేనని దుఃఖించ సాగెను, పిదప రామునిగాంచి సుగ్రీవుడు రామా నీకుతెలియని దేమున్నది. కపిలరాజ్యానికి నన్ను నృపునిగా చెస్తే నీసతి దారిగని నీకు అండగా నిలచెదనని వాగ్దానము చేసెను మహపరాక్రమ శాలి ఆయిన వాలి పలువరములు గలవ్యక్తి అనిపలికెను. వచ్చేపౌర్ణమినాడు ద్వంద యుద్దానికి వాలిని అహ్వానింపుమని తెలిపెను, పౌర్ణమిరోజు సుగ్రీవుడు వాలిని ద్వందయుద్ధానికి రమ్మనికపురంపెను గధా దారియైవాలి ద్వంద యుద్ధములో సుగ్రీవుని చిత్తుగా కొట్టగా నేలపై బోర్ల పడిన సుగ్రీవుడు రామా చిలిపనోట్లో శిరము దూర్చినట్లయ్యేనంటూ రోదింపసాగెను,

అప్పుడు రాముడు ఇలాపలికెను. పరాభవము నీకుకలుగలేదు మీరిరువురి పోలిక ఒక్కటిగాకన్పించెను, గనుక ఊరకుంటిననీ పల్కెను అంతట లక్ష్మణుడు చెంతనున్న మల్లెలతను తెచ్చి సుగ్రీవ కంఠాన అలంకరించెను, పిదపరాముడు తిరిగి వాలితో యుద్ధము చేయాల్సిందీ కోరెను. విధిలేకసుగ్రీవుడు వాలిని యుద్దానికి పిలిచేను. కోపోద్రేకుడయిన వాలి అంతఃపురంనుండి బయటకువస్తు ప్రాణాలతో విడిచిపెడితే తిరిగియుద్దానికి సంసిద్దుడవు కమ్మని అంటూ ద్వంద యుద్దము ప్రారంభించెను

ఓ తాటివృక్షం పొదమాటున దాగినరాముడు విల్లుఎక్కు పెట్టి శరం విడిచెను. శరము సరిగా వాలివక్షస్థలంపై తగలగా వాలి నేలకూలెను. చెంతకేగిన రామునితోవాలి రామా నీకార్యము ఏదైన ఉంటే ఒక్క క్షణంలో చేసిఉండేవాడినె రాజ్యకాంక్ష కోసము దొంగసాటున నన్ను సంహరించుట న్యాయమా అనిపలికెను అప్పుడు పరంధాముడయిన రాముడు ఇలాఅంటూవాలి నీవు జంతువులా ప్రవర్తించినందుకు జంతువులా వేటాడితిని అనిపలికెను అయిన వచ్చే ద్వాపర యుగమందు నీకుతెలియ కుండగనే నన్ను నీవు సంహరించెదవు అని వరంఇచ్చెను. తనపుత్రుడయిన అంగదున్ని రాముడు సుగ్రీవుని హస్తాలలో వుంచి వాలి ఆయువులు బాసెను. పట్టాభిషిక్తుడయిన సుగ్రీవుడు పరమానందముతో వసంత కాలం నుండి తిరిగి వచ్చిన వసంతకాలం వరకు అన్నభార్య తనభార్య అయిన తారలతో అంతఃపురమంతా ఆనందడోలికలలో తెలియాడుచుండెను. శ్రీరాముడు విషాదాజ్ఞతో ఉక్కిరిబిక్కిరౌతున్న పరిస్థితిని అర్థంచేసుకున్న వాయునందనుడు మందిరంలోయున్న సుగ్రీవుని సెంతకేగి సుగ్రీవ ఇదినీకు ధర్మమా! నీకోసం సర్వస్వం విడిచిన వాడిలా ఏదో నీవు సహాయం మొనరించదవని భావించిన రామునికి ఇదేనా చేస్తున్నసహాయం అంటూతూలనాడెను.

ఆనందాన సర్వం మరచిన సుగ్రీవుడు ఇహలోకమునకు వచ్చినట్లు అంజనేయా! మన్నించుము అని కోరుచూ మరునటి చతుర్థ దిక్కులకు బలాఢ్యులయిన శూరులను పంపడానికి సన్నిద్ధంచేసెను. సర్వసైన్యాన్ని సమావేశపరచాడు సుగ్రీవుడు. వీరాధివీరులను విభజించి తూర్పు, పడమర ఉత్తర దిక్కులకు సాగనంపెను. దక్షిణం వైపున అంజనేయుడు జాంబవంతుడూ అంగదుడు మొదలైన శక్తివంతులను పంపడానికి సిద్ధపడెను రామునిచెంతకేగిన వాయుపుత్రుడు స్వామి తమగుర్తుగా ఏదైన చిహ్నం ఇవ్వవలసినదిగా కోరెను. రాముడు ఇచ్చిన ఉంగరము మొలత్రాడు వద్ద బద్రపరచె,

చెంగుచెంగున మిత్రులతో కూడి దక్షిణ దిశగా పయనిస్తూ కన్యాకుమారి కడలి తీరం చేరిరి, అచ్చట గుమ్మిగూడినవీరులు దూరంగా కన్పించిన ద్వీపానికెవరు వెళ్ళుతారని ప్రశ్నించుకొనిరి, అంగదుడు వెళ్ళెను గానీ తిరిగి వచ్చుశక్తిహీనునిఅని పలికెను జాంబవంతుడు మారు మాట్లాటలెదు అయిన జాంబవంతుడిలా మాట్లాడాడు

అంజినేయ నీ శక్తి అసమాన్యము బ్రహ్మాది దేవతలవర సాలభ్యంతో నీశక్తికి మించిన వారు ఈ జగత్తులో లేరు, నీవు చిరంజీవివి నీకు సర్వవిధ్యలు వచ్చు. జ్ఞాపకసిద్ధీ గావించుకో కార్యసిద్దుడవు కమ్ము అని పలెక్కెను

కామరూప విధ్యచె మహోన్నత శక్తిభిన్నుడై గగనానికి కాయంపెంచసాగెను తనశక్తి తనకు తెలియకుండ ఉండడం వల్ల ఇన్నాళ్ళు అమాయకంగా ఉన్న చిరంజీవి అ క్షణమందే సిద్ధమై ద్వీపంచుట్టు వెడలసాగెను, అ ద్వీపం ఎంతొ మనోరంజీతముగా ఉన్నది, సూర్యభగవానుడు అస్తమించెను కమ్మచీకటులు క్రమ్మిన లంకాద్వీపంలో వెలిగించినద్వీపము కాంతులతొ ఎంతో రమ్యంగా నగుపించెను.

అంజనీతనయునికి హిందుమహాకడలిని దాటీ లంకా షట్టణ కోటగోడవద్ద దిగీన అంజనెయున్ని భీశరకాయుని అయిన లంకిణి గాంచెను, మాయలతోడ అంజినేయుడు లంకిణి జయించిన పిదప వానరంకాయుడు కన్పింప లంకానాశని కల్గు సిద్ధాంతాన్ని స్థిరీకంచెను. అంజనేయునికి దారిచూపి లంకిణిమాయమయ్యెను రాత్రి సప్తమి గడియలయ్యెను, నప్పట్టికీ పారస్త్బత గలిగెను. అంతఃఖపురమందు అంజనేయుడు కామరుప విధ్యచె నెవరి కంట పడకుండ ఓ పాన్పుపై తొంగిచూడగా రాముడు వరించిన రూపవతి తారాసపడెను.

అయిన రామున్ని ధ్యానించె జానకి ఇలా సుఖనిద్రనిద్ర పోవునా అనీ అంజనేయుడు తలచి తిరిగి వానరరూపుడై అశోక వృక్షలపై ఎగురుతూ ఆశోకవనమందు కాలిడెను.

అప్పుడుఅప్పుడె రావణుడు సీతవద్దకు వచ్చి రాముని గూర్చి పరిహాసపు పౌరుషపలుక్కులు పలికిసీతనుపడ్పించ్చపోసగెను ఈ దృశ్యాలి ఆకారాల గాంచిన ఆంజినేయుడు వృక్షముపై నుండి క్రించకు జొచ్చి జానకీన హాస్తములను జొడించి అమ్మా జానకి అన్ని పలికెను క్షణంవెనుక రావణుని పలుకులు విన్న జానకి ఓ హెూ తిరిగి వచ్చెదవా ? సిగ్గుచెదు అ టూ తిట్టసాగెను, అమ్మా నేను హనుమంతుడను. రాముని బంట్టును అంటూ అ రాముడు నీ నాదుడు నొసంగీన ఉంగిలియుక మిదనెవట్టూ అ సితకు అంజి నేయుడు నొఎగెను.

రాముని ఉంగాళియకాన్ని తిలకి చిన సీత పదునెదు మాసాల చిత్రవదను. మరచి హాయిగా ఆనందిపసాగెను. అంజినే యుడు తల్లి నీవు నా భుజస్కందాలపై అ శీనురాలివై నుండుము గడియకాలములో స్వామిచెంత చెర్చదనని పలికెను ఏమో చిన్న వానరుడవు నీకు అంతశక్తి ఉన్నదా అన్నైఅచర్యమ సీత తెలిపెను

అప్పుడు వాయిపుత్రుడు గగన మండలము తాకినంత ఎత్తు ఎదిగి అమెను దిగ్భ్రాంతికి లోనుచెసెను. అయిన సీత వాయుపుత్రునితో ఇలా అంది శక్తి సామర్థంగల అరాముడే నన్ను చెలవిడిపించాలి ఆయనకుసహాయమొనర్చడానికీ తోడుగారమ్మ నని సీత పలికి తన శిరోమాణిక్యమును హనుమకిచ్చెను. వానరు డయిన అల్లకల్లోలము చెసి అందమయిన అశోకవనాన్ని నెల కూ ల్చెను. బ్రహ్మాస్త్రధారియైన మేఘనాథునికీహనుమ బంధిఅయ్యెను

మరునాడు రాజశేఖరితో అశీనుడైన రావణుడు ఆంజనేయుని చర్యలపై మండిపడి కఠినంగా శిక్షించవలెనని ఆజ్ఞాపించదలచెను, మంత్రిఅయిన సోదరుడు విభీషణుడు అడ్డుదగిలి నెవరన సంధికైన, సమరంబుకైన వచ్చిన రాయబారిని శిక్షించుట రాచ కార్యమునిపించుకోదు అని హితవుపలికెను.

అయితే వానరంబుకు గల కపికి నూనెపోసి అగ్నినికట్టమనె రావణుడు, భటులు అలాగోచేయగా తోచినంత ఆంజనేయుడు లంకాపురిని దగ్ధపరచి కడలితో మంటను నార్పి రాముని చెంతచేరి సీతమ్మ జాడ తెలియపరచెను, నాదినము రాముడు పట్టలేనంత ఆనందము అంగదుడు సంతోషముతో ఆనంద తాండవం గావించెను. రాముని అనతో సుగ్రీవుని ప్రతిజ్ఞతో హనుమ ధైర్యాది శౌర్యముచె హిందుమహకడలిపై వంతెన ఏర్పాటుచేయు తలించిరి హనుమ జాంబవంతాది పుణ్య పురుషులు రామా అని పదమును. చిన్నచిన్నశిలపై వ్రాస్తువుండగా వేళాదివానరలు శిలలను కడలిపై వేయనారంబించిరి ఇలా సప దినములలో వంతెన పూర్తి కాజెసెను.వానరసెనతొ రామలక్ష్మణా సుగ్రీవ, హనుమ, జాంబవంతు అంగదులు లంకానగర పొల్లిమేరల్లో చేరియుద్దబేరీలను మ్రోగించిరి.

యుద్దబేరిల శబ్దాల వీణుల వెంటపడి సీత ఆనందపరవశులయెను. మండొదరి రావనిచెంతచెరి ఇలా పలికేను. నాథా సీత మనపుత్రీ అనీ పలికితివి గదా ! మరి ఏలా అమెను రాముడు నీ వెంటఇన్నాళ్ళు రాముని జాడ తెయపరచిన వెంటనె అల్లునీ

స్వాగత సత్కారాలతో తోడ్కొనివచ్చి పంపుతామంటిరే, తనకుమార్తె సహనాన్ని పరీక్షించెదనని పలికి అశోకవన మందు సీతను ఉంచితిరే, మీశక్తి సామర్థ్యములు నేనెరుగుదుగాన దయ పరచి వివరింపుమనివేడుకొనెను మండోదరి పుత్రికారత్నం గెల్చు కొను వాడు భీరుడో, ధీరుడో తెలియుని బ్రహ్మరాతకు, శివస్మృతుల కు తాళం మనముచేయ జాలమనెను, నాగర్భ మందు ప్రాణపు తుండ ఉంచ్చంతవరకు నన్ను జయింపశక్తి ఈపదునాలుగు మం డలములందు లేదనిపల్కెను, అప్పుడే ఆ పలుకులువిని విభీషణు డు రావణ, మండోదరులకు నంస్కారములు తెలిపి సోదరా ! వానర కంఠకుని చేష్టయుద్ధ పరాకాష్టకు చేరుకుంది, యుద్ధభేరిల శబ్దం మ్రోగినది అని నెరిగించెను. ఉదయం రవికిరణాలు పృ ధ్విని చేరుకోక పూర్వమే యుద్ధం ప్రకటించెదమనిచెప్పి రావణు డు అంతఃపుర మందు గల శివాలయము లోపలికి ప్రవేశించెను,

శుభోదయానంతరం రామ. రావణ సైన్యాలు భీకర యుద్ధ ము నారంభించిరి వేలాది సైన్యం ఇరు వర్గాలవైపు నేలకూలెను మేఘనాథుని కుట్రచే లక్షణుడు మూర్ఛిల్లి ప్రాణాపాయస్థితిగలి గెను, జాంబవంతుని సూచనలతో హనుమ సంజీవికరమూలికను తీసుకొని రావడానికివెళ్ళి కాంతిపుంజములతో అలనాడే శిఖరాన్ని హస్తమందుపట్టి తెవగా సంజీవిని మూలికతో లక్ష్మణు డుతెప్పరి ల్లెను. యుద్ధము తిరిగి ప్రారంభ మయ్యెను, మాయాసీతను చెర బట్టినట్లు రావణుడుయుద్ధముచేసెను మాయనని తెలిసిరాముడు శోకించలేదు. మూడుదినములు రేయింపగలు జరిగినది విభీషణు డు శుభోదయంబునకు ముందే రాముని శరణుజొచ్చి రామా మా సోదరుని ప్రాణం ఆయన గర్భంనందే గలదు అనిపలికెను. రా ముడు ఆనందంతో విభీషణున్ని చేరదీసి లంకాపురికి రాజుని చెస్తామని వాగ్దానము చెసెను.

యుద్ధము ప్రారంభము కాగా రామభాణాన్ని రాముడు వదలగా రావణుని గర్భము చేదించి ప్రాణ శక్తిగల గర్బాస్త్రము చిట్లిపోయెను. ప్రాణం పోవుటకు ఆసన్నమగు సమయములో మండోదరి ఫరుగు పరుగున రావణాన్ని కాయం చెంతకు చేరి ఏడ్చుచుండెను, మూడు అవతారములలో శత్రువుగా జన్మించెదనని పలికిన రావణుడు రామున్ని స్తుతి చేసెను. తనఅవతారం విడిచి వైకుంఠం చేరుకోవాలని తపనచె ఇటు ప్రవర్తించితినని అయినా సీతను ముట్టలేదని తనకుమార్తె అయిన సీతపై అనుమానము పెట్టుకోవలదని రామున్ని మెప్పించి రావణుడు కళ్ళుమూసెను.

మండోదరివంక చూసి రాముడు అత్తగారు మీపతిదేవుని చితి ఎన్నియుగాలు వచ్చివెళ్ళిన ఇలా దహించుచున్నట్లె వుంటు వుంది నెన్నటికి ఆరదు అనితెలిపి మండోదరి యొక్క సతి సహగమనాన్ని నిరోదించెను. విబీషనున్ని లంకాపురికి రాజుగా పట్టాభిషకుని గావించి సీతతోడ లంకాపట్టణ పొలిమేరల్లో జొచ్చిరి. అయోధ్యాపురి పట్టణ వాసులకు తెలిసి రోజే తనసతిని పరాయి ఇంటగలదాన్ని ఏడాది తర్వాత గైకొని వచ్చెనని అపహాస్యం చేయుదురేమోనని లక్ష్మణున్ని చెంతకు పిలిచి చితిపేర్చి సీతను పునీతగా మార్చుకోమని వివరించెను, పతిఎడబాటును ఓర్చిఎండకుఎండి వానక తడిసి పతియే ప్రత్యక్ష దైవముగా భావించిన సీతకు మరో జన్మఎత్తినట్లు అయ్యెను లక్ష్మణుడు చితిపేర్చగా జానకి అందులో దూకెను అగ్నిహోత్రుడు చల్లారి సీతమ్మను పైకితెచ్చి రామా సీతఎప్పటికి పునీతనే పదుల మాటలకు లొంకి జానకిని కష్టపెట్టితివి అంటూ పలికి సీతను రామునికి అప్పగించి

అగ్ని పుష్పకవిమానం నొసంగి మాయమయ్యె. సీత, రామ లక్ష్మణులు పుష్పకవిమానం బూని అయోధ్యావైపు పయనమైరి. దశ చతుర్థ వర్షంబులు పూర్తి అయిన సోదరుణు వదిన, తిరిగి రాకపోవుట అసాధ్యమని తలంచి భరతుడు అగ్నిగుండములో దుముకుటకు సిద్ధపడుచుండెను. పుష్పకవిమానంనేరుగా అయోధ్యపురిపై వచ్చుటగాంచి పౌరులు రామయ్యతండ్రి వచ్చె తల్లి సీతమ్మతే అన్న పిలుపులు విని భరతుడు అగ్నిగుండం చెంతనుండి మరలి వచ్చెను. అన్నపాదములకు మ్రొక్కి భరతుడు రాజ్యము స్వీకరింపుమని కోరెను. ఒకశుభగడియలో సీతా రాముల పట్టాభిషక్తం జరిగెను. ఇలా పంచవర్షములు ఆనంద మాలికల మధ్య జానకీ రాములు పరవశులగుచుండిరి విధిచక్రము నొకనాడు జానకీ వైపు తిరిగెను. నెవడో పౌరుడు సీతనుగూర్చి అపార్థంబుగా వ్యాఖ్యానించిన పలుకులు వినిపించినట్లు వేగురలు రామునికిచెప్పిరి

తక్షణం సీతను అడవులకు పంపాలని నిశ్చయించుకున్న రాముడు. లక్ష్మణున్ని పిలిచి మీవదిన అయోధ్యకు చేరువలోగల వనంలో కొద్దిమాసములు గడుపుదుననికోరినది. నీవువెంటనే కార్యసిద్ధికమ్ము అంటూ ఆజ్ఞాపించెను. సోదరుని భావిన అర్థంగాంచుకున్న లక్ష్మణుడు లోలోన దుఃఖించుచూ సీతమ్మను రథంపై ఆశీనురాలినిచేసి లక్ష్మణుడు తోడ్కొనివెళ్ళెను. వాల్మీకి ఆశ్రమం చేరువగువేళ రథంనిలిపి మాతా నన్ను సోదరుడయిన రామున్ని అపార్థం గావించుకోకు లోకులపలుకులు విని రామయ్య ఆజ్ఞను శిరసా వహించితినని పలికి సీతను అచటవదలి వెళ్ళిపోయెను. అపుడు సీతపరిస్థితి ఎలావుండిదంటే అందరి కంటా కన్నీరు కారక మానదేమో!

"నవమాసంబులు నిండినట్టి గర్భంబుతో పతి నెడబాసి
తోడు నీడ లేక కారడవులలోన కాలెట్టినట్టి సీతకు
కన్నీరు గలగల రాలుచుండ, దిక్కులేక, తీవ్రతేలి
యక నాకలి అవహించి మూర్ఛిల్లె పావని జానకి"

ఆశ్రమ మహిళలు కొందరు వాల్మీకికి తెలుపడంతో వాల్మీకి సీతగా గుర్తెరిగి ఆశ్రమంలోనికి తోడ్కొనివెళ్ళి పితృవుకన్నమిన్నగా లాలించ చూచె. వసంత కోయిలలు చక్కని గానం చేయుచుండ రసవత్తర గాలులు వీచుచుండ గొపాలురు అల్లరిపాటలు పాడుచున్నవేళ సీతమ్మకు ప్రసవవేదనలు ప్రారంభమయ్యె. కలకంచి రాగాలు పాడుచుండ ఆశ్రమ పడతులు అమెచుట్టు మూగిరి వాల్మీకీ మహర్షి అనందముతో ఆశ్రమంలో అటు ఇటు పచార్లు గావించుచుండెను మధుర ఘడియలు ప్రవేశించుచుండెను సీతమ్మ మగశిశువును ప్రసవించెను వాల్మీకి మహర్షి శిశువు గ్రహరాశులను పరిశీలించి లవుడు అని నామకరణము చేసెను. లవుడు చంద్రబింబంవలె దినాబివృద్ధి చెందుచుండెను. నొకనాడు ఆశ్రమ వనితలతోగూడి నీటికోసం వెడుచుండగా వానరములు కొన్ని తమపసికూనలను ఉదరముతో పట్టుకొని క్షీరము త్రాపించుచుండెను.

మాతృ హృదయం కరిగి సీతవెనుదిరిగి వెళ్ళి ఊయలనున్న లవున్ని ఎత్తుకొని వెళ్ళెను. లవుడు ఉన్నాడని భ్రమించి అక్షులులేని హీనుడయిన ఓముని ఊయల ఊపుచుండెను, శిశువును సీత తీసుకవెళ్ళినదని తెలియక అముని ఖాలి ఊయలను తాడ్చుడు చేసి భయంచె మరోశిశువును సృష్టించెను. నీటి కొరకు తరళి మరలిన సీతవచ్చి ఊయల తిలకించగా మరో శిశువు నగుపించెను చెంతవున్న మునినిగాంచి ఈశిశువు ఎవరని ప్రశ్నించెను మునివివరంగా తెలిపెను. వాల్మీకి పూర్వాపరాలను తెలియజేస్తూ జానకమ్మ నీకుగల రాశిలో ద్విపుత్రులని లిఖించబడినది.

విధిఇలా కలిగినదని బావించి ద్వీపుత్రునిగా భావించి కుశుడని నామకరణం గావించెను. శుక్లపక్ష చంద్రుని వలే లవకుశులు అంద చందాలలో ముద్దులై, అర వీర భయంకర అస్త్ర శాస్త్ర నైపుణ్యులుగా వాల్మీకి తయారు చేసెను. రామాయనాన్ని అక్షర జ్ఞానహీనుడయిన వాల్మీకి విజ్ఞుద్యాముడై రామాయణ గ్రంథాన్ని వ్రాయ ప్రారంభించెను. రామాయణ గ్రంథాన్ని పరిపూర్ణముగా లవకుశులకు వినిపించెను. కాలచక్రం దశవర్షంబులు తరిగి పోయెను సీతలేక విలపించిన రాముడు దుఃఖపరవశుడయ్యెను. వశిష్టమహర్షి సూచనమేరకు శ్రీరామచంద్రుడు అశ్వమేదయాగం గావించ తలంచెను. స్వర్ణకారులచేత స్వర్ణసీతను తమారుచేయించెను. యాగం ప్రారంభంకాగా యజ్ఞశ్వన్నివిడిచిరి యజ్ఞశ్వంవెంట శత్రుజ్ఞుడు సైన్యం వెడలెను వాల్మీకి ఆశ్రమం చేరువకాగా మాతృమూర్తి పూజకోసం పుష్పాలు తెచ్చుటకు వెళ్ళిన కుశుడు యజ్ఞాశ్వముఖముపై గల పసిడిరేకులందు కంట్టివేచితివా అని కుశున్ని పశ్నించెను. పిచ్చిరాజా ధైర్యసాహసం ఉన్నవాన్ని, రామున్ని ఎదిరించగలశక్తి ఉన్నందున అందుకే కట్టివేచితినని పల్కెను. ఎంతచెప్పినను మాట వినకనే శతృఘ్నుడు యుద్దానికిదిగెను. ఈవిషయాన్ని తోటిమిత్రులు లవునికి ఎరింగించటంతో లవుడు కుశుని తోడుగా నిల్చి శతృఘ్నున్ని సైన్యాన్ని మూర్చిల్లజేసెను.

రాముని అజ్ఞతొ యుద్దాని కెళ్ళిన భరత లక్ష్మణులకు ఇదేగతిపట్టెను, అప్పటి విధిలేని పరిస్థితులు ఇలావున్నాయి.

రాముని సోదరులున్ పరాక్రమధీరులున్‌గానీ, వారికి
గెల్పువారలు ఈ భూమండలమందు యున్నవారలు
దిక్కులేకతాను రణరంగమునకు నేగుసమయం
ఆసన్నమయ్యె! అయినన్ ఆవీరులన్ గాంచవలెనని
అరాముడు తలంచెన్

పరాక్రమ శూదులైన లవ, కుశల ధీటుకు బ్రహ్మాస్త్ర పరాక్రమశాలి ఐన ఆంజనేయుడు సైతం పట్టుబను. రామనంద నుడే యుద్ధభూమికి తరలిరాగా లవకుశులు ధీటుచెంది ఎదురు తిరిగి యుద్ధము ప్రారంభించమని పలికిరి. బిడ్డలా మీరు పసికూనలు నా పరాక్రమాలు అతీతం ఇది యుద్ధం కాదు అని రాముడు లవకుశులకు నచ్చజెప్ప జూచెను నీవు పరాక్రమశాలి అంటూ బొంకుచుంటివి, గాని విశ్వమాత సీతకు ద్రోహము చేసినవాడవు నీవు ఆమె పంచదశ వర్షంబుల వయస్సు లోన రజత వర్షంబుల ను కారడవులలో కాలం వెళ్ళబుచ్చ జేసితివి తల్లిఅయిన సీతను చెంత లేకపోగా మరోవనితతో నీవు అశ్వమేధ యాగమే, మమ్ము ఓడిచూడుము. మీ తండ్రులు కనిపించుదురని లవకుశులు గంభీరంగా పలికిరి. బాలులారా! అవివేకంతో ఉచ్చరించు చుంటిరి. మరో వనితతో యాగ పరిపూర్ణత చేయడం ఎందుకు బంగారుతో రూపొందించిన ప్రతిమతో యాగం జేయుచుంటినని పలికెను. కారడవులలో వదిలిన సీతమ్మను కనీసం నేడయినను వెతికించ లేదెందుకు? ఇదిస్వార్థమా? అంటూ ప్రశ్నించిరి

దిక్కుతోచని రాముడు ఇలా అర్థం వచ్చునట్లు చెప్పెను
మార్జాల కూనలవలె గర్జింపతగదు తమకు అర్థా అర్థంబులు
గ్రహింపక నెరుగరు మీరున్ నాధర్మపత్ని అటుల విమర్శింప
మీకెన్ని హృదయంబులు నొక అస్త్రంబుతో మీ
కంఠముల్ కత్తిరించెదన్ ఆ ఆ కత్తిరించెదన్.

అని రాముడుపలుకగా రామా! నీవుపరంధాముడవు అని మామాత వక్కాణించినన్ గాని నీశక్తి ఇకచాలు పూరింపు శంఖముల్ గావింపుము యుద్ధమున్ అనిపలికిరి. అంజనేయుడు అప్పటికి దూతగా స్మరణచేస్తూ సీతమ్మను గాంచెను. కొందరు గోపాలురు వెళ్ళి అమ్మా మి తనయులు సాక్షాత్తు శ్రీరామునితో యుద్ధమున నిలచిరి అనిపలికిరి

అప్పుడు సీతమ్మ పరుగు పరుగున యుద్ధపు టంచులు జేరువౌకొలది ఆమెమది ఘోషింపు ప్రారంభించెను నాలస్యము జరిగిన రామ బాణంబునకు తనపుత్రుల నేమయిన బలిఇచ్చు నేమో ఇద్దరుతనయులు పితృదేవుడని గానక ఘోరఘాటున పతిని గాయపరచెదరో బ్రహ్మదేవుడా అంటూ రామ లవకుశలచెంత చేరనారంభించెను.

స్వామీఅంటూ సీత దూరండే ఘోషిస్తు విలపించసాగెను లవకుశులారా! ఇన్నాళ్ళు ఇన్నాళ్ళు చిన్నారి హృదయాలను గాయం కాగూడదని తెలుపకుంటిని నేనే సీతను ఆయన మీపితృదేవుడని ఆవేదన వ్యక్త పరచెను అక్కడికి విచ్చేసిన వాల్మీకి కథ సుఖాంతమైనదని భావించెను. అయిన శ్రీరామచంద్రునికి తనయులను అప్పగించుటా కాదా నా జీవితకాలం సమీపించు చున్నది. ఇన్నాళ్ళునేమలేకున్నా నా కోసంజీవించారు. కానిఇపుడు లవకుశులలో నాఅజిశవీడి కదులుచు టిని కామ, క్రోధ, మద మాత్సర్యాలకు చంపుకొంటిని తండ్రి కన్న కడమహనీయులు మరో జన్మలో తన సతిదేవేరిగా కలుగుటకు అనుగ్రహింపుమని దూరంనుండే ప్రార్థించెను లవకుశులను ప్రక్కకు విడిచి జానకి అంతమాటఅనకు నాకేమిఅక్కరలేదు ఇన్నాళ్లు ఇన్నేళ్లు ప్రాణమున్న జీవశ్చవములా జీవించి నన్ను ఆఖరి క్షణములో ఇలా శోకింప పలపెట్టతగదు నీవు నాపలుకులు విశ్వసింపుమని కోరెను.

పంచదశ వర్షంబులు పృధ్విపై జన్మించిన మాతృమూర్తి
సర్వభూతములు నిండిన నా స్వామి రామమూర్తి
సతిని నేనయి జీవించిన తనకున్గల కాంక్షతీర్చ
నా కాయంబును సజీవంబుగా తోడ్కొని వెళ్ళుమమ్మ

అని అశ్రులనిండుగా కన్నీరు మున్నీరుగా కార్చుతూపతి తనయుల గాంచి కన్నీటిని పన్నీటిగా మార్చుకొనచుండగా చెంత నే పృద్వీద్విపుటలుగా చీలి నందు స్వర్ణసింహాసనంబుపై పృద్వి దేవి కల లలాడుచూ భూమిపై కిచేరి తనయుని రమ్మని ఆహ్వా నించెను తండ్రిచిక్కెనని సంతోషించాలో తల్లిదూరం అయిందని మదనపడవలయునో నెరుగని లవకుశులు అమ్మా అమ్మా,అమ్మా అంటూ విలపించు చున్నంతనే భూదేవి తనఅంశ అయిన సీతతో సీతతొ పాతాలంబులోనికి వెడలి పోయెను. పదకొండు వర్షంబుల నసంతరం చెరవచ్చు నన్న సంతోషాన్ని ఖండించి జానకి దూరం కాగా చెంత మిగిలిన రుద్ర శూరులయిన కుమారులను అక్కున చేర్చుకొనెను శ్రీరాముడు. అప్పటికి మూర్ఛిల్లిన సర్వసైనికులు రామసహోదరులు ఎల్లరు వాల్మీకిమహర్షి ఆశీర్వాదములుగైకొ ని అయోధ్యాపురికేగిరి అశ్వమేధయాగానికి కనకాభిషేకం కురి పించిన కుబేరునికి, ఐరావతంలో వచ్చేసిన దేవేంద్రాదిదేవతలకు శ్రీరాముడు శుభాకాంక్షలు తెలిపెను.

వశిష్ఠ, విశ్వామిత్ర. వాల్మీకి తదితర ఋషీశ్వరులకు భక్తి పూర్వకముగా పూజించి పసిడి గోవులను దాన మొసగెను శ్రీరాముడు బంగారు సీతను అంతఃపురంలో తరలిం చగా లవకుశులు అమ్మా అంటూ ప్రతిమను చూస్తు తమ మాతె నంటూ దుఃఖింపసాగిరి. బాలులారా! మీమాత ఇకనాయందే ఉ న్నది నేనే ఇకనుండి అమ్మా నాన్ననంటూ శ్రీరామచంద్రుడు పలికెను లవకుశులకు యుక్తవయస్సు రాకతొ శ్రీరామచంద్రు డు శుభగడియలలొ లవకుశులను అయోధ్యాపురి యువరాజులు గా ప్రకటించి రాజ్యపట్టాభిషేకము గావించెను ఈర్ష ద్వేషహీన రామ సామ్రాజ్యాన్ని లవకుశులు రామునికన్నా మిన్నగాపాలించి చరిత్ర ఫుటలలొ నిలిచిరి.